అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 164. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శుక్రవారం.14.03.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కాలేజీలో హోలీ సంబురాలు


హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హైదరాబాద్‌లోని స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కాలేజీలో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని రంగులతో సందడి చేశారు. దీంతో కళాశాల ప్రాంగణమంతా రంగులకలగా మారింది. విద్యార్థులు పరస్పరం రంగులు చల్లుకుని పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ, నృత్యం చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ సత్యప్రసాద్ లంక మాట్లాడుతూ ప్రేమ, స్నేహం, సామరస్యానికి ప్రతీక హోలీ పండుగ అని అన్నారు. ప్రమాదకరమైన రసాయనాలతో కాకుండా సహజ రంగులతో ఈ వేడుకలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో స్టాన్లీ కాలేజీ కార్యదర్శి, కరస్పాండెంట్ కె కృష్ణారావు, డైరెక్టర్లు టి రాకేశ్‌రెడ్డి, ఆర్ ప్రదీప్‌రెడ్డి, డీన్ ఎ వినరుబాబు, డైరెక్టర్ వి అనురాధ, ఏవో ఏ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నిక ఏకగ్రీవం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానాలకు ఐదు నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయి. కాంగ్రెస్ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. దీంతో ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ఉపెందర్‌రెడ్డి ప్రకటించారు

# విజయవంతంగా స్పేడెక్స్ డి-డాకింగ్ ప్రక్రియను పూర్తి చేసిన ఇస్రో

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అంతరిక్ష ప్రయాణంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) కీలక మైలురాయిని సాధించింది. అంతరిక్షంలో స్పేడెక్స్ డి-డాకింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసింది. అంతరిక్ష ప్రయోగ సమయంలో ఉపగ్రహాలను నింగిలోనే అనుసంధానం చేసేలా ఇస్రో ఈ మిషన్‌ను ప్రారంభించింది. దీనికి సంబంధించి ఇస్రో తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. 'అనుకున్న విధంగానే క్యాప్చర్ లివర్ 3 విడుదలైంది. రెండు ఉపగ్రహాలకు డి-క్యాప్చర్ కమాండ్ ఇవ్వడం ద్వారా విజయవంతంగా డి-డాకింగ్ ప్రక్రియ పూర్తయిందని' పేర్కొంది. ఈ ఘనతను సాధించడంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఇస్రో బృందాన్ని ప్రశంసించారు. 'ఇస్రో టీమ్‌కు అభినందనలు. స్పేడ్‌ఎక్స్ ఉపగ్రహాలను విజయవంతంగా డీ-డాకింగ్ చేయడం ద్వారా గగన్‌యాన్, చంద్రయాన్4 లాంటి భవిష్యత్తు మిషన్‌లకు మార్గం సుగమం అయింది. ప్రతి భారతీయుడు సంతోషించే విషయం ఇదని' ఎక్స్‌లో పోస్ట్ చేశారు. గతేడాది డిసెంబర్ 30న ఇస్రో తన ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపింది. పలుమార్లు ప్రయత్నించిన తర్వాత ఈ ఏడాది జనవరి 16న డాకింగ్ ప్రక్రియ పూర్తి చేయడం ద్వారా ఈ అరుదైన మైలురాయిని సాధించిన యూఎస్, రష్యా, చైనాల తర్వాత నాలుగో దేశంగా



భారత్ నిలిచింది. స్పేడ్‌ఎక్స్ మిషన్ చంద్రయాన్-4, భారత్ అంతరిక్ష స్టేషన్‌ను నిర్మించడం వంటి అనేక భవిష్యత్ ప్రాజెక్టులకు ఎంతో కీలకం. ఇందులో డాకింగ్ టెక్నాలజీలను ఉపయోగిస్తామని ఇస్రో ఛైర్మన్ వి నారాయణన్ పేర్కొన్నారు.

# రేపటినుంచి ఒంటిపూట బడులు


హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు యాజమాన్యాల్లోని అన్ని పాఠశాలల్లో శనివారం నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు పాఠశాలల్లో అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఒంటిపూట బడులు వచ్చేనెల 23 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు జరుగుతాయని తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామని




పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు యథావిధిగా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తామని వివరించారు. అయితే పదో తరగతి పరీక్షా కేంద్రాలుండే పాఠశాలల్లో మాత్రం ఈనెల 21 నుంచి వచ్చేనెల నాలుగో తేదీ వరకు మధ్యాహ్న ఒంటిగంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఆదేశాలను అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలలు అమలు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు తగు చర్యలు తీసుకోవాలని ఆర్జేడీలు, డీఈవోలను కోరారు. వచ్చేనెల 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులుంటాయి.

# సొరంగంలో ప్రమాదకర పరిస్థితి

మహబూబ్‌నగర్ అమృత్ తెలంగాణ: ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాద స్థలం వద్ద రోజు రోజుకూ ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతోంది. కార్మికులను గుర్తించి వెలికితీయాలన్న తపనతో రెస్క్యూటీమ్‌లు పని చేస్తున్నాయి. అయితే, పైకప్పు పడిపోయే ప్రమాదముందని అధికారులు ఆందోళన చెందు తున్నారు. అతి జాగ్రత్తగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు కదులుతున్నారు. మనుషులు, యంత్రాలు (రోబోలు) కలిసి మట్టిని తవ్వడం.. కార్మికులను గుర్తించడం, తవ్విన మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటికి పంపే పనిలో ఉన్నారు. సింగరేణి బొగ్గు గని ప్రాంతాలలో ఉపయోగించే టెక్నాలజీని వాడుతున్నారు. రోబోలు తవ్విన మట్టికి మించి పై నుంచి మట్టి పడుతోంది. మరోవైపు ఊట నీటిని ఎప్పటికప్పుడూ బయటకు పంపుతున్నారు. కార్మికుల ఆచూకీ కోసం 24గంటలూ పని చేస్తుండగా.. అదే క్రమంలో అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. గంటకు 5 క్యూబిక్ మీటర్ల మట్టిని బయటకు పంపుతున్నప్పటికీ అంతకుమించి మట్టి వచ్చి చేరుతున్నది. అటానమస్ హైడ్రాలిక్ పవర్ రోబోలు, కేరళ నుంచి వచ్చిన కడావర్ డాగ్స్ సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. డి-1, డి-2, డీ-3 ప్రదేశాలలో తవ్వకాలకు ఉబికి వస్తున్న నీరు ఆటంకంగా మారింది. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు రెండుసార్లు రోబోలను సొరంగంలోకి పంపారు. మనుషులు వెళ్లలేని ప్రదేశాల్లో రోబోలు మట్టిని తవ్వి బెల్ట్ మీదకి వేస్తుండటంతో మరో రెండ్రోజుల్లో కార్మికుల ఆచూకీ తెలిసే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.సహాయక చర్యలపై గురువారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్‌లో డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఉన్నతాధికారులతో సమీక్షించారు. సహాయక బృందాలు రెస్క్యూ ఆపరేషన్లను 24 గంటలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్టు వివరించారు. దక్షిణ మధ్య రైల్వేకు




చెందిన ప్లాస్మా కట్టర్స్, థర్మల్ కట్టర్స్ బృందాలు టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్‌ను కత్తిరించే పనిలో నిమగ్నమై ఉన్నట్టు తెలిపారు. ప్రమాద ప్రదేశంలో తవ్వకాలు జరుగుతున్న డి-1, డి-2 ప్రాంతాల్లో సింగరేణి ర్యాట్ మైనర్స్ బృందాలు నిరంతరాయంగా పని చేస్తున్నట్టు చెప్పారు. టన్నెల్ బోరింగ్ మిషన్ భాగాలను లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్టు తెలిపారు. డి-1, డి-2 ప్రదేశాలకు మరోసారి కేరళకు చెందిన కడావర్ డాగ్స్ స్క్వాడ్‌లను పంపినట్టు చెప్పారు. సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, ర్యాట్ మైనర్స్, కడావర్ డాగ్స్, హైడ్రా, అన్వి రోబోటిక్స్ బృందాలు పాల్గొంటున్నాయి.

# అంబేద్కర్ విగ్రహం వద్ద హైటెన్షన్..


హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేశారు. విరమించాలని పోలీసులు విజప్తి చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎంతకూ వినకపోవడంతో అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో హరీష్ రావు, కేటీఆర్, జగదీష్ రెడ్డి, కోవా లక్ష్మి, సబితా ఇంద్రారెడ్డి సహా పలువురు ఉన్నారు. కాగా, అంతకుముందు అసెంబ్లీలో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 'మేము కూడా ప్రజలు ఎన్నుకుంటేనే సభలోకి వచ్చాం. మీరు మేము ఎన్నుకుంటేనే స్పీకర్ అయ్యారు. ఈ సభ



మీ సొంతమేం కాదు' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీంతో రగడ స్టార్ట్ అయ్యింది. క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేసినా జగదీష్ రెడ్డి తగ్గలేదు. దీంతో సభ్యుల డిమాండ్ మేరకు జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తూ స్పీకర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేసి అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళనకు దిగారు.

# జగదీష్ రెడ్డిని సస్పెన్షన్ చేయడం పిరికిపంద చర్య : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై సస్పెన్షన్ వేటు పడిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ఇష్యూపై ఆ పార్టీ కీలక నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెన్షన్ చేయడం పిరికిపంద చర్య అని.. జగదీష్ రెడ్డి ఎక్కడా సభా గౌరవాన్ని కించపరచలేదు అన్నారు. రేవంత్ రెడ్డి లాగా బూతులు మాట్లాడి తగ్గించలేదు.. చట్టవిరుద్ధ చర్యలకు కూడా పాల్పడలేదు. కేవలం ఏకవచనంతో మాట్లాడారన్న అపవాదుతో సస్పెండ్



చేయడం వెనుక మీ భయం, ఆందోళన కనబడుతున్నది. ఆయన అలా మాట్లాడితే అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో మాట్లాడాల్సింది లేదా, క్షమాపణ కోరాల్సింది.. కానీ ఏకపక్షంగా సస్పెండ్ చేయడం మీ చేతగాని తనానికి నిదర్శనం అని విమర్శించారు.

# తెలంగాణను బీఆర్ఎస్ తుప్పు పట్టించింది

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: పదేండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ తుప్పు పట్టించిందని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆ తుప్పును వదిలిస్తూ ముందుకెళుతున్నట్టు తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్‌లో కార్మికుల ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచికానందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగానికి కేసీఆర్ రావడం కాదని, అసెంబ్లీలో చర్చలకు రావాలని సవాల్ విసిరారు. డీలిమిటేషన్ అనేది లిమిటేషన్ ఫర్ సౌత్ అని విమర్శించారు. గురువారం నాడిక్కడ తుగ్లక్ రోడ్ 23వ అధికారిక నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. పాలనకు అలవాటు పడ్డ అధికారులు, రాత్రికి రాత్రే వ్యవస్థనే సెట్ చేయాలంటే? కుదరదని, అలా చేస్తే ఒక్కసారిగా సిస్టమంతా కొలాప్స్ అవుతుందని చెప్పారు. పదేండ్ల పాలనలో కేసీఆర్ ఏ ఒక్క పాలసీని రూపొందించలేదని అన్నారు. తాను టూరిజం, రెవెన్యూ, ఇలా అనేక పాలసీ రూపకల్పనలో బిజీగా ఉన్నట్టు చెప్పారు. ఇక చరిత్రలో ఎవరూ చేయలేని ఎస్సీ వర్గీకరణ, కుల గణన, రూ. 2 లక్షల వరకు రుణమాఫీలను చేసి చూపినట్టు తెలిపారు. 2029 ఎన్నికలకు వెళ్లేప్పుడు ప్రజలే ఈ విషయాలన్నీ గమనిస్తారని అన్నారు. లీడర్ రేవంత్ చెప్తే చేస్తాడు, చెప్పినవి చేశాడు కదా అని వాళ్లే మనకు అండగా నిలుస్తారని చెప్పారు.

ఏనాడైనా మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ ప్రాజెక్టులపై ప్రశ్నించారా ?

తెలంగాణ అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. నిధులు, ప్రాజెక్టుల విషయంలో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు కేంద్ర మంత్రులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. 'కేంద్ర మంత్రివర్గంలో పనిచేసే వాళ్లు సొంత రాష్ట్రాల సమస్యలను లేవనెత్తాలి. ఆయా రాష్ట్రాలకు అండగా నిలవాలి. కానీ మన మంత్రి కిషన్‌రెడ్డి మాత్రం రాష్ట్రానికి సంబంధించిన అంశాలేమీ పట్టించుకోరు' అని విమర్శలు గుప్పించారు.

కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారు?. మూసీ, త్రిబుల్ ఆర్, మెట్రో ఇలా ఎన్నో ప్రాజెక్టుల విషయంలో కేంద్రంతో ఆయన ఏమైనా మాట్లాడారా?. మెట్రో విషయంపై కేంద్రంతో ఆయన ఎందుకు మాట్లాడటం లేదు?.' అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్‌లపై కిషన్ రెడ్డి ప్రధాని మోడీతో మాట్లాడి అనుమతులు తెప్పిస్తే, రుణాలిచ్చేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయి. రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతుందని చెప్పడానికి కేంద్ర మంత్రుల తీరే నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో అప్పు ఉంది కాబట్టే ఆ అప్పుపై తాను మాట్లాడుతున్నట్టు చెప్పారు. రూ.7లక్షల అప్పు ఉన్న విషయాన్ని ప్రజలకు చెప్పకపోతే ఎలా అని ప్రశ్నించారు.

నేనేంటో హైకమాండ్‌కు తెలుసు

తానేంటో పార్టీ హైకమాండ్‌కు తెలుసునని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గాంధీ కుటుంబంతో తనకు సాన్నిహిత్యం లేదని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఆయన కొట్టివేశారు. అవసరమైతే ఖర్గే, రాహుల్ గాంధీలతో మాట్లాడి తనకు కావాల్సింది తెచ్చుకునే సామర్థ్యం ఉందన్నారు. 'ఎవరో ఏదో అనుకుంటున్నారని నేను పట్టించుకోను. గాంధీ కుటుంబంతో మీరు, అందరూ అనుకునే దానికంటే ఎక్కువే సాన్నిహిత్యం ఉంది. నేనెవరో తెలియకపోతే పీసీసీ చీఫ్ నన్ను సీఎంని ఎలా చేస్తుంది?. కలిసిన ప్రతిసారీ ఫొటోలు తీసుకోవాల్సిన అవసరం లేదు. ఫొటోలు ఉంటేనే వారితో సాన్నిహిత్యం ఉందనుకోవడం తప్పు' అని అన్నారు.

బీజేపీది హిడెన్ ఎజెండా

హిందీ జాతీయ భాష ఏమీ కాదని, దేశంలో ఎక్కువ మంది మాట్లాడుతున్న




భాష మాత్రమేనని సీఎం న్నారు. అటువంటి హిందీ భాషను దేశ ప్రజలపై రుద్దడంలో బీజేపీది రహస్య ఎజెండా అని వ్యాఖ్యానించారు. మూడు భాషల విధానాన్ని సీఎం రేవంత్ తప్పుబట్టారు. 'అసలు హిందీ జాతీయ భాష ఏంటి? మీరు అనుకుంటే సరిపోతుందా? హిందీ అనేది దేశంలో ఎక్కువ మంది మాట్లాడే భాష. ఆ తర్వాత అత్యధికంగా తెలుగు, బెంగాల్ మాట్లాడుతారు. మీరు హిందీ మాట్లాడతారు కదా? అందరూ అదే మాట్లాడాలి అంటే ఎలా?. అందుకే హిందీ భాషను మనపై రుద్దడంలో ఏదో రహస్య ఎజెండానే ఉంది' అంటూ మండిపడ్డారు.

ఎమ్మెల్సీతో విజయశాంతికి న్యాయం..

ఎమ్మెల్సీతో విజయశాంతికి సముచిత న్యాయం చేసినట్టు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఆదేశాల మేరకు ఆమె ఎన్నికల్లో పోటీ చేయలేదన్నారు. పార్టీ గెలుపుకోసం క్యాంపెయిన్ చేశారని, నిబద్ధతతో ఎంతో కాలంగా కష్టపడి పని చేశారని గుర్తు చేశారు. అందుకే ఆమెకు ఎమ్మెల్సీ ఇచ్చినట్టు చెప్పారు. మరోవైపు మహిళా రిజర్వేషన్ల అమలులోనూ ఆమెకు ఎమ్మెల్సీ ఇవ్వడం సరైందిగా భావిస్తున్నట్టు తెలిపారు. పదవుల విషయంలో తాను ఈక్వేషన్స్ చూడనని సీఎం స్పష్టం చేశారు. 'నేను అధికారంలోకి వచ్చాక పార్టీ డీసీసీలు, అనుబంధ సంస్థలకు చెందిన 37 మందికి చైర్మెన్ పదవులు ఇచ్చాం.' అని చెప్పారు.

ఓన్ ట్యాక్స్ రెవెన్యూలో తెలంగాణ నెంబర్ వన్

ఓన్ ట్యాక్స్ రెవెన్యూ కలెక్షన్లలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందని సీఎం చెప్పారు. ద్రవ్యోల్బణం 1.3కి తగ్గిందని చెప్పారు. అలాగే రాష్ట్రంలో నిరుద్యోగం 8.8 శాతం నుంచి 6.1 కు తగ్గించినట్లు వివరించారు. ఈ లెక్కలు సోషల్ ఎకనామిక్ సర్వే, కేంద్ర ప్రభుత్వ గణాంకాలని తెలిపారు. సీఎంగా తెలంగాణకు భారీ పెట్టుబడులు తెచ్చానని గుర్తు చేశారు. డీలిమిటేషన్‌తో యూపీలో పార్లమెంట్ సీట్లు 80 నుంచి 120 పెరిగితే, తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే పెరుగుతాయన్నారు.అంటే.. యూపీలో 40 సీట్లు పెరిగితే, తమిళనాడులో 21 సీట్లు మాత్రమే పెరుగుతాయని, ఇలా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. తెలంగాణలో వినూత్నంగా రైజింగ్ తెలంగాణ "భారత్ సమ్మిట్" పేరుతో కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అమెరికా మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామాతో పాటు సుమారు 60 దేశాల నుంచి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్టు వెల్లడించారు. ఈ సమ్మిట్ నిర్వహించాలి అంటే కేంద్ర ప్రభుత్వం "పొలిటికల్ క్లియరెన్స్" ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు.

# ప్రశ్నార్థకంగా 85 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు : రాహుల్ గాంధీ

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలతో ఆరు రాష్ట్రాల్లోని 85 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీలు "క్రమబద్ధమైన వైఫల్యమని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు తమ మధ్యనున్న విభేదాలను పక్కనపెట్టి కఠిన చర్యలు తీసుకున్నప్పుడే "తీవ్రమైన సమస్య" పరిష్కారమౌతుందని అన్నారు. పేపర్ లీకేజీ యువతకు ప్రమాదకరమైన పద్మవ్యూహంగా మారిందని గురువారం ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. కష్టపడి చదివే విద్యార్థులను, వారి కుటుంబాలను ఈ లీకేజీలు అనిశ్చితిలోకి నెడుతున్నాయని, తీవ్రమైన ఒత్తిడి కలిగిస్తున్నాయని అన్నారు. కష్టానికి తగిన ఫలితం లేకపోతే.. కష్టపడి పనిచేయడం కంటే నిజాయితీ లేకపోవడమే మంచిదనే



తప్పుడు సందేశం తరువాతి తరానికి వెళ్తుందని అన్నారు. ఇది ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. దేశాన్ని కుదిపేసిన నీట్ పేపర్ లీక్ వ్యవహారానికి ఏడాది కూడా కాలేదని, ఈ అంశంపై తీవ్రమైన నిరసనలు చేపట్టామని అన్నారు., నిరసనల తర్వాత మోడీ ప్రభుత్వం ఒక కొత్త చట్టం పేరుతో దాక్కుందని, ఇదే పరిష్కారమని ప్రక టించి చేతులు దులుపుకుందని అన్నారు. కానీ ఇటీవలి లీకేజీలు ఆ చట్టం వైఫల్యాన్ని నిరూపించాయని అన్నారు. పరీక్షలు విద్యార్థుల హక్కు, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనైనా కాపాడుకోవాలని స్పష్టం చేశారు.

# శిశు మందిరాలు సంస్కృతికి నిలయాలు

## ఆశ్రయ ఫౌండేషన్ చైర్మన్ కేదార్నాథ్ శరణ్య, శిశు మందిర్ పాఠశాలకు 50 వేల విలువగల ఎల్ఈడి టీవీ అందజేత..... వారిని ఘనంగా సన్మానించిన పాఠశాల యజమాన్యం






: శిశు మందిర్ పాఠశాలకు ఎల్ఈడి టీవీ ఆన్ చేసిన ఆశ్రయ ఫౌండేషన్ చైర్మన్

నిర్మల్ జిల్లా బైంసా: మార్చ్ 13 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలో గల శ్రీ సరస్వతీ శిశు మందిర్ గుజిరిగల్లి బైంసా పాఠశాలలో టీం ఆశ్రయ (టీం ఆశ్రయ) ఫౌండేషన్ కు చెందిన కేదారినాథ్ శరణ్య, రూ.50,000 విలువైన ఎల్.ఈ.డి టీవీ ని బహూకరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది శ్రీ ఠాకూర్ రవీందర్ సింగ్, ముఖ్య అతిథిగా హాజరై, ఎల్ఈడి టీవీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టెక్నాలజీ వినియోగం ద్వారా విద్యార్థులకు తెరపాఠం పరిపుష్టమవుతుందని, బోధనలో చిత్రాలు, వీడియోల ద్వారా సమగ్ర అవగాహన కల్పించడం విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా బోధన విద్యార్థులకు త్వరగా నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. అంతేకాకుండా, శ్రీ సరస్వతీ శిశు మందిరాలు క్రమశిక్షణకు నిలయాలని, విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుండాలని, విలువలతో కూడిన విద్య అందించడం ద్వారా సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సహ కార్యదర్శి సరుకొండ దామోద, పాఠశాల నిర్వాహక సభ్యులు నూకల సురేష్, శివకుమార్ బచ్చు వార్, బన్నెల్లి సుదర్శన్, పి. కాశీనాథ్, జిలకరి రాజేశ్వర్, దర్బార్ శ్రీశైలం, సాయినాథ్ గుజ్జులవార్, గుజ్జులవార్ లక్ష్మణ్, ప్రాంత సంగీత ప్రముఖ్ సాయినాథ్ గారు, పాఠశాల ప్రధానాచార్యులు గంగాధర్, పోషకులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు

# భీం దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## భీమ్ దిక్ష అంటే జ్ఞాన దీక్ష... జిల్లా అంబేద్కర్ సంఘం.. అధ్యక్షుడు బత్తుల రంజిత్,

నిర్మల్ జిల్లా మార్చి 13 అమృత్ తెలంగాణ మార్చ్ 15 న మాన్యవర్ కాన్షిరాం జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14 బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు జరిగే భీమ్ దీక్ష ను విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్, అన్నారు, భీం దీక్ష అంటే జ్ఞాన దీక్ష అని దీనిని జిల్లాలోని అన్ని గ్రామాలలోని అంబేద్కర్ సంఘం సభ్యులు నాయకులు తప్పకుండా భీమ్ దీక్షని స్వీకరించాలని కోరారు దీక్ష ప్రారంభ కార్యక్రమం నిర్మల్ సోఫీ నగర్ లో గల బుద్ధ విహార్ కేంద్రం లో ఈనెల 15 తారీకున జరుగుతుందని ఇట్టి



మాట్లాడుతున్న అంబేద్కర్ సంఘం నాయకులు

కార్యక్రమాన్ని అంబేద్కర్ సంఘ నాయకులు సభ్యులు బహుజనవాదులు అందరూ కూడా హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో BSI జిల్లా ట్రెజరీ సేపురి సిద్దు, జిల్లా నాయకులు ఆకుల రమేష్, పులి అశోక్, పుష్పుర్ సతీష్ తదితర నాయకులు సభ్యులు హాజరయ్యారు


# నూతన ఎస్పీగా బదిలీపై వచ్చిన అఖిల్ మహాజన్ ను మర్యాదపూర్వకంగ కలిసిన కాంగ్రెస్ పార్టి వర్కింగ్ ప్రెసిడెంట్ అలిసెట్టి నాగన్న


అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ జిల్లాకు నూతన ఎస్పీగా బదిలీపై వచ్చిన అఖిల్ మహాజన్ ను మర్యాదపూర్వకంగ కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అలిశెట్టి నాగన్న పూల బొకేతో అభినందించి శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్పంచ్ రతన్ కలవడం జరిగినది



# రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్







అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై చర్చించేందుకు వీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ సూచించారు. జిల్లా కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలతో గురువారం సాయంత్రం హైదరాబాద్ ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారులుగా వ్యవహరించే కలెక్టర్లతో పాటు ఈ.ఆర్.ఓలు తమతమ స్థాయిలలో పొలిటికల్ పార్టీ మీటింగ్ లు ఏర్పాటు చేసి అప్ డేట్స్ అందించాలన్నారు. సమావేశాల తేదీ, సమయాన్ని ఖరారు చేస్తూ ముందస్తుగానే రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, చేసిన తీర్మానాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, సమావేశాల వివరాలను సీఈఓ కార్యాలయానికి, గుర్తింపు పొందిన పార్టీల ప్రధాన కార్యాలయాలకు పంపించాలని సూచించారు. కాగా, ఓటరు జాబితా సవరణకు సంబంధించి కొత్తగా వచ్చిన దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ సకాలంలో పరిష్కరించాలని సీ.ఈ.ఓ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ లు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ పండుగ సందర్భముగా ముందుగా కాముని దహనం చేసేటప్పుడు అందరూ జాగ్రత్తగా వహించండి.

నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయం..
సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి.
సంప్రదాయ రంగులు ఉపయోగం ఆరోగ్యకరం.
ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు.
మహిళల పట్ల మర్యాదగా ఉండాలి.
నిర్మల్ జిల్లా ఎస్పీ Dr G.జానకి షర్మిల, ఐపీఎస్.

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ హెూలీ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పి Dr జానకి షర్మిల, ఐపిఎస్ నిర్మల్ జిల్లా ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు... జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దు, సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని తెలిపినారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలి, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసి మెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి అన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దు అని కోరినారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని విజ్ఞప్తి చేసినారు.




# తెలంగాణ రాష్ట్రం లో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ లు లేని గ్రామీణ నియోజకవర్గాలలో స్థల సేకరణ కై గురువారం సంజయ్ కుమార్ ఐఏఎస్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ , లేబర్ ఎంప్లాయిమెంట్ శిక్షణ శాఖ నిర్వహించిన జూమ్ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలిసి పాల్గొన్నారు.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని గురువారం జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత నియోజక వర్గాలలో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు సూచించారు. స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని, తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను సోమవారం లోగా సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలోని బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం లో ఏ.టీ.సీ కేంద్రాల ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించి పూర్తి వివరాలతో కూడిన నివేదికను సోమవారం లోగా పంపిస్తామని తెలిపారు. జూమ్ మీటింగ్ లో rdo వినోద్ కుమార్, ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపల్స్, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# విద్యా శాఖ కార్యదర్శి (FLN). విద్యార్థుల్లో అభ్యాస సామర్థ్యాలను బలోపేతం చేసే అంశం పై గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు తో , విద్యాధికారులతో, నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పాలనాధికారి రాజర్షి షా పాల్గొన్నారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ EK Step (ఒక అడుగు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద AI (ఆర్టి ఫిషియల్ ఇంటిలిజెన్స్ )AI ఆధారిత పరిజ్ఞానం తో ప్రభుత్వ పాఠశాలల్లో 3 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల్లో చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులకు తెలుగు వ్రాయటం, చదవటం, గణితం లో చతుర్విధ ప్రక్రియలు గణాంకాలు, బాగాహారాలు సులువుగా నేర్పడానికి A X L. (అసిస్టెంట్ లాంగ్వేజ్ లర్నింగ్). ద్వారా విద్యార్థులు చాలా సులువుగా శ్రద్ధతో చదవడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందనీ, ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు క్రింద 6 జిల్లాలలో ప్రారంభించడం జరిగిందనీ అన్నారు. మిగితా 27 జిల్లాలలో ఈ నెల 15 వ తేదీన శనివారం మొదటిదశ ప్రారంభించడం జరుగుతుందని, అందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలనీ అన్నారు. కంప్యూటర్లు, విండోస్ 10 ఇన్స్టాల్స్, ఇంటర్నెట్ సౌకర్యం, హెడ్ సెట్స్ మొదలైనవి అన్నీ సమకూర్చుకోవాలని తెలిపారు . వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా పాలనాధికారి విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో మొదటిదశ లో ఎంపిక కాబడిన 9 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించడం జరుగుతుందని, 15 వ తేది శనివారం 4 స్కూల్ లో ప్రారంభించడం జరుగుతుందని అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారిణి ప్రణీత ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, meo లు మనోహర్, వెంకట్రావ్, క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# జన్నారంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..

జన్నారం :అమృత్ తెలంగాణ: రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను గురువారం జన్నారం మండల కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల అధ్యక్షుడు, ముజాఫర్ అలీ ఖాన్ మాట్లాడుతూ.. అసెంబ్లీ స్పీకర్ దళితుడు అయినందునే ఉన్నతవర్గాల ఎమ్మెల్యేలు అతని పోడియంపై విరుచుకుపడి అగౌరవపర్చడం సరికాదన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సభా మర్యాదలు పాటించకుండా స్పీకర్ను ఎమ్మెల్యేలను అనుచితంగా మాట్లాడడం సరికాదన్నారు. వెంటనే జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య,



నాయకులు రాజశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం సతీష్, దాముఖ కరుణాకర్, మామిడిపెల్లి ఇందయ్యా దూమల్ల రమేష్, గంగన్న అజారుద్దీన్, డైరెక్టర్ తిరుపతి, ప్రశాంత్, కానేశ్వర్ నందు నాయక్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఓ శ్రీధర్ రావు, గ్రామపంచాయతీ సిబ్బందికి ఘనంగా సన్మానం

తాడ్వాయి :అమృత్ తెలంగాణ: ఇటీవల మండలంలోని కొండపర్తి గ్రామాన్ని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించారు. గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తి లో గవర్నర్ పర్యటన విజయవంతం కావడానికి, పరిశుభ్రంగా గ్రామాన్ని తీర్చిదిద్దడంలో కృషి చేసిన మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) శ్రీధర్ రావు,తాడ్వాయి పంచాయతీ కార్యదర్శి రేగ రాజశేఖర్,గ్రామపంచాయతీసిబ్బందిని మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా మహిళలకు నూతన వస్త్రాలు (చీరెలు) సమర్పించారు. అనంతరం కొండపర్తి



గ్రామస్తులు మాట్లాడుతూ.. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు, రాష్ట్ర మంత్రి సీతక్క గార్ల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## హోళి పండగ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పాలనాధికారి రాజర్షి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జరుపుకొనే హెూలీ పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు జిల్లా పాలనాధికారి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ సంవత్సరం పాల్గుణ మాసం పౌర్ణమి రోజున దేశ వ్యాప్తంగా పండుగను జరుపుకుంటారని, జిల్లా ప్రజలు అందరూ ఆనందోత్సవాలతో, సంతోషంగా హెూళి పండుగను సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హెూలీ పండుగను నిర్వహించుకోవాలని, పిల్లలు రంగులు చల్లుకొనే సమయం లో జాగ్రత్తలు పాటించాలని కోరారు.

## లోక భూమారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ విజయ డైరీ మాజీ చైర్మన్ లోక భూమా రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన స్వగ్రామైన రుయ్యాడిలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజాసేవలో ఉండాలని ఆకాంక్షించడం జరిగింది. కార్యక్రమంలో మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు తడిసెన వెంకట్ రెడ్డి, అట్ల గోవర్ధన్ రెడ్డి, నలిమెల నవీన్ రెడ్డి, కుదురుపాక సురేష్, కొరటి ప్రభాకర్, అలీమ్ ఖాన్, సమ్ము తదితరులు ఉన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా నూతన ఎస్పీ అభినందనలు తెలిపిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఎస్పీకి బొకే ఇస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లా నూతన ఎస్పీగా నియామకమైన అఖిల్ మహాజన్ జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . కార్యక్రమంలో మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు తడిసెన వెంకట్ రెడ్డి, అట్ల గోవర్ధన్ రెడ్డి, నలిమెల నవీన్ రెడ్డి, కుదురుపాక సురేష్, కొరటి ప్రభాకర్, అలీమ్ ఖాన్, సమ్ము తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలులి

ఆదివాసీ కాంగ్రెస్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ఈ రంగుల ప్రపంచంలో హెూలీ పండుగ ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో ఇందిరామరాజ్యం ఇంటింటి సౌభాగ్యం మన తెలంగాణ ఆడబిడ్డలకు కోటీశ్వరులు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు

## ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా హెూలీ పండుగను జరుపుకోవాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ పోస్టులు.
నదులు, వాగులు, చెరువులలో ఈతరాని వారు వెళ్లకూడదు
ఇతరుల అనుమతి లేకుండా రంగులను పుయ్యరాదు
వాహనం నడిపే క్రమంలో రంగులను వేయకూడదు
తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై జాగ్రత్తలు వహించాలి.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : హెూలీ పండుగ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా యువత విద్యార్థులు ప్రజలకు సంబంధించి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పలు సూచనలు తెలియజేశారు. మొదటగా జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. యువత, విద్యార్థులు మద్యం సేవించి వాహనాలను నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. నదులు, వాగులు, చెరువులలో ఈత రాని వారు వెళ్లకుండా ఉండడం శ్రేయస్కరమని తెలియజేశారు. వాహనాలు నడిపే వారిపై రంగులు చల్లుతూ ఇబ్బందులు కలిగించకూడదని తెలిపారు. ఇతరుల అనుమతి లేకుండా రంగులను పూయరాదని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్పోస్టును ఏర్పాటు చేసి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. యువత రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటివి చేయకుండా తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. సహజసిద్ధమైన రంగులను ఉపయోగించడం శ్రేయస్కరమని తెలియజేశారు.

## కేసుల నమోదులో జాప్యం చేయవద్దు - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

ఘన్పూర్ చెక్పోస్ట్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ
బోథ్, బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్లో ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ.
సిబ్బంది కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించేలా చూడాలి.









అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : కేసుల నమోదులో చాప్యం చేయకుండా సక్రమంగా కేసుల నమోదు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ మరియు బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బోథ్ పోలీస్ స్టేషన్ నందు ఒక మొక్క నాటి పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాలపై వాటి స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్లో నమోదు అవుతున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, ప్రతి ఒక్క ఫిర్యాదును ఆన్లైన్లో, ఆఫ్లైన్లో నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో వారీగా ఉన్న రౌడీ షీటర్ లను మరియు సస్పెక్ట్ షీట్లను ఓపెన్ చేసి వారిని నిరంతరం తనిఖీ చేస్తూ ఉండాలని తెలియజేశారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు జాగ్రత్తలు చేపడుతూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రిసెప్షన్ సెంటర్ నందు వచ్చే వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా సిబ్బందిని కేటాయించి బాధితులకు తగు న్యాయం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఉండే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించేలా చూసుకోవాలని తెలిపారు. కేసుల నమోదు ఎటువంటి జాప్యం లేకుండా ఉండాలని తెలిపారు. ఘన్పూర్ చెక్ పోస్ట్ ని పరిశీలించి వాహనాల రాకపోకలు గమనించారు, అదేవిధంగా మహారాష్ట్రతో సరిహద్దుతో ఉన్నందున దొంగలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తతో ఉండాలని తెలిపారు. నూతన పోలీసు సిబ్బందికి అన్ని రకాల విధులను కేటాయిస్తూ వారిని అని రంగాలలో నిష్ణాతులను చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సర్కిల్ సీఐ ఏ వెంకటేశ్వర్లు, బోథ్ మరియు బజార్హత్నూర్ ఎస్సై ఎల్ ప్రవీణ్, ఏ అప్పారావు, పిఎస్ఐ రాజశేఖర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రైకర్ చైర్మన్ సన్మానం




అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ : ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గం చైర్మన్ జాదవ్ రోహిదాస్ గా ఎన్నికైన మొదటి సరిగా ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ ఏతెలంగాణ ట్రైకర్ చైర్మన్ డాక్టర్ తేజవత్ బేల్లయ్య నాయక్ మరియు నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ తో కలసి సాల్వతో సన్మానం చేసి ధన్యవాదములు తెలిపారు

## వివేకానంద పాఠశాలలో హెూలీ సంబరాలు



సారంగాపూర్ :అమృత్ తెలంగాణ: వివేకానంద పాఠశాలలో హెూలీ సంబరాలు//మండల కేంద్రంలోని వివేకానంద స్కూల్లో గురువారం హెూలీ పండుగ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు రంగులు చల్లుకుంటూ ఆనందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సముద్రాల గీత,ప్రిన్సిపాల్ విమల మాట్లాడుతూ.. హెూలీ పండుగ సాంప్రదాయ పండగ సంతోషంగా జరుపుకోవాలని కోరారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాలు విద్యారులు పాల్గొన్నారు.

## కెఎన్ఆర్ ట్రస్టు సేవలు అభినందనీయం..



సారంగాపూర్ :అమృత్ తెలంగాణ: కెఎన్ఆర్ ట్రస్టు సేవలు అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ, దశరథ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య లు అన్నారు. మండలంలోని జామ్ గ్రామానికి చెందిన కోర్వ నవీన్ రెడ్డి న్యాయవాది నెలకొల్పిన కొర్వ నవీన్ రామ క్రిష్ణ రెడ్డి ట్రస్ట్ (కెఎన్ఆర్) జాం/ హైదరాబాద్ గార్ల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంతో పాటు కౌట్ల(బి),మలక్ చించోలి గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, ఇంగ్లీష్ డీ క్షనరీ లు పరీక్ష సామాగ్రి అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడారు..సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలు ప్రగతి బాట పడతాయని అన్నారు.కాంగ్రెస్ నాయకులు కోర్వ నవీన్ రెడ్డి న్యాయవాది కెఎన్ఆర్ ట్రస్టు అందించిన సహకారాన్ని అందిపుచ్చుకొని ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను శ్రద్ధగా చదివి పది పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల తరుపున కెఎన్ఆర్ ట్రస్టు సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒలత్రి నారాయణ రెడ్డి,జగదీష్,లక్ష్మన్,సత్యం, భోజన్న,రమేష్,పోత రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు..



జన్నారం :అమృత్ తెలంగాణ: మండలంలోని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీలోని చెరుకుగూడెంలో గురువారం పోచమ్మగుడి ఆలయ కమిటి ఆధ్వర్యంలో మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని పలువురు మహిళలు పవిత్ర స్థానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో ఒక్కపొద్దులతో పిండి,తీపి పదార్థాలతో నైవేద్యాన్ని తయారు చేసుకుని గ్రామ సమీపాన ఉన్న పోచమ్మ గుడి వద్దకు ఊరేగింపుగా వెళ్లి బోనాలు సమర్పించుకొని, ముక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,ఆలయ కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతంలో ఇన్వెంటరీ సర్వే..



సారంగాపూర్ :అమృత్ తెలంగాణ: మండలంలోని కౌట్ల(బి) అటవీ ప్రాంతంలో గురువారం ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా బెంగళూరు అసిస్టెంట్ డైరెక్టర్ సమత్ సర్వే నిర్వహించారు. మొక్కల పెరుగుదల, అటవీ అభివృద్ధి, గడ్డి జాతుల పెరుగుదల, వివిధ అటవీ సంబంధ అభివృద్ధి అంశాల పైన ఇన్వెంటరీ సర్వేను నిర్వహించారు. నిర్దిష్ట ప్రాంతం భౌతిక అంశాలు ఆస్తుల స్థితి జాబితా అంచనా ప్రాజెక్టు ను చేయడం కోసం అటవీ సిబ్బందితో కలసి సర్వే చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎఫ్ఆర్ఓ నజీర్ ఖాన్, ఎఫ్ బి ఓ స్వప్న లు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

పెద్దవంగర : అమృత్ తెలంగాణ: విద్యార్థులు సమాజంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డా. నాగవాణి, కేజీబీవీ ప్రత్యేకాధికారి గంగారపు స్రవంతి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి తొర్రూరు వారి ఆధ్వర్యంలో కేజీబీవీ పదోతరగతి విద్యార్థులకు గురువారం పరీక్ష సామాగ్రిని అందజేశారు. అనంతరం సంస్థ అధ్యక్షురాలు వాణి, పద్మ, శైలజ తో కలిసి మాట్లాడారు. పరీక్షల సమయంలో విద్యార్థులు భయాన్ని వీడాలన్నారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి, సరిత, కళ్యాణి, సైదమ్మ, సత్యవతి, జానకి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పు సత్యాగ్రహంపై విద్యార్థులకు అవగాహన

యర్రగొండపాలెం :అమృత్ తెలంగాణ: మార్చ్ 13.యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఉప్పు సత్యాగ్రహం గురించి బిఏ చదువుతున్న విద్యార్థులు బుధవారం నాటక రూపంలో ప్రదర్శించారు. 1930 మార్చి 12వ అహమ్మదాబాద్‌లోని శబర్మతి ఆశ్రమంలో చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం గురించి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీధర్‌నాయుడు, డాక్టర్ పి ప్రదీప్ మాట్లాడుతూ ఉప్పుపై ఆంగ్లేయ ప్రభుత్వం పన్ను విధించడాన్ని నిరసిస్తూ జాతిపిత మహాత్మాగాంధీ స్వాతంత్ర్యోద్యమ కాలంలో చేపట్టిన మహోజ్వలమైన ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నుంచి 1930వ సంవత్సరం మార్చి 12వ తేదీన మహాత్మాగాంధీ దండియాత్రను ప్రారంభించారు. గాంధీ దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించినప్పుడు, ఇది కోట్లాది భారతీయులు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొనడానికి స్ఫూర్తినిచ్చింది. గుజరాత్ సముద్రం తీరం వెంబడి 400 కిమీల పాటు సాగిన మహాత్ముని యాత్ర 1930వ సంవత్సం ఏప్రిల్ ఆరో తేదీన దండిని చేరుకుంది. అక్కడే, మహాత్ముని సమక్షంలో వేలాదిగా ప్రజలు చట్టవిరుద్ధంగా సముద్ర జలాల నుంచి సొంతంగా ఉప్పును తయారు చేశారు. చట్టాలను ఉల్లంఘించి గాంధీజీ అరెస్టయ్యారు. ఈ ఉద్యమంలో భాగంగా మద్యపానశాలలు, విదేశీ వస్త్ర దుకాణాల ముందు ధర్నా, రాస్తారోకో వంటి నిరసన కార్యక్రమాలు అహింసాయుతంగా నిర్వహించారు. గాంధీజీ పిలుపుతో దేశం నలువైపుల నుంచీ ఉద్యమ నాయకుడి సారథ్యంలో ప్రజలు నిరసనలు తెలిపారు. అస్సాంలోని సిల్హెట్, బెంగాల్‌లోని నౌఖాలీ, మద్రాస్ రాష్ట్రంలోని మద్రాస్, ఆంధ్ర, కేరళలోని కాలికట్, ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్,



నేటి పాకిస్తాన్‌లోని (ఆనాటి భారత్) పెషావర్ తదితర ప్రాంతాల్లో ఉప్పు సత్యాగ్రహ ఉద్యమం వివిధ రూపాల్లో జరిగింది. గహర్వాల్ ప్రాంతంలో ప్రజలపై కాల్పులు జరపడానికి సైనికులు నిరాకరించడం ప్రాధాన్యత సంతరించుకుంది. మహారాష్ట్రలోని షోలాపూర్‌లో వస్త్ర పరిశ్రమ కార్మికులు సమ్మెకు దిగారు. 'ఎత్తిన జెండా దించని' ఉద్యమం కూడా ఇందులో భాగంగా ప్రారంభమైంది. తోట నర్సయ్య నాయుడు ఆంధ్రలో ఎత్తిన జెండా దించని స్వాతంత్ర్యయోధుడిగా కీర్తిపొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టర్మ్ ఫీజులతో సంబంధం లేకుండా పీజీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్ష ఫీజులు కట్టించుకోవాలి : ఏఐఎస్ఏ




తిరుపతి అమృత్ తెలంగాణ: 13. టర్మ్ ఫీజులతో సంబంధం లేకుండా పీజీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్ష ఫీజులు కట్టించుకోవాలని ఏఐఎస్ఏ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో స్థానిక ఎస్వీయు ఆర్ట్స్ కళాశాల ఉపాధ్యక్షులు ఆచార్య భాస్కర్ రెడ్డికి గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్పులు రాక విద్యార్థులు అల్లాడిపోతుంటే మరోపక్క పీజీ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించాలి అంటే టర్మ్ ఫీజు కచ్చితంగా చెల్లించాలి అనే నిబంధన పెట్టడం ఎంతవరకు సమంజసం అని వాపోయారు. ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్ లు విడుదల చేయకపోతే విద్యార్థులు ఏం చేస్తారు అని వారు విమర్శించారు. టర్మ్ ఫీజుతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ సెమిస్టర్ పరీక్ష ఫీజులు చెల్లించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు అందరితో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. సానుకూలంగా స్పందించిన వైస్ ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని టర్మ్ ఫీజుతో సంబంధం లేకుండా పరీక్ష ఫీజులు చెల్లించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏ అధ్యక్షు కార్యదర్శి రంజిత్ కుమార్, చిన్న, నాయకులు రాజు, వేణు, కృష్ణవంశీ, వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలేరు నదిపై చప్టా నిర్మించాలి: సిపిఎం

టంగుటూరు :అమృత్ తెలంగాణ: మార్చ్ 13. సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ఈ రోజు చింతలపాలెం, రామనాథపురం గ్రామాల్లో పర్యటన చేసింది. ఈ రెండు గ్రామాల మధ్య ఉన్న పాలేరుపై చప్టా లేనందున, రోడ్డు లేనందున తాము చాలా ఇబ్బంది పడుతున్నామని ఆ గ్రామాల ప్రజలు సిపిఎం బృందం దృష్టికి తీసుకొనివచ్చారు. ఈ బృందానికి చప్టా నిర్మించాల్సిన ప్రాంతాన్ని, గుంతలు పడి, ఇసుకతో ఉన్న రోడ్డును చూపించి రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రామనాథపురం గ్రామంలో రోడ్డుకు ఒక వైపు నందనవనం పంచాయతీలో, రెండోవైపు పలుకూరు పంచాయతీలో ఉండటం వల్ల తమకు చాలా ఇబ్బంది కరంగా ఉందని ప్రజలు బృందానికి తెలిపారు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జీ శ్రీనివాస్, టీ రాము, వి మోజెస్, తానికొండ నారాయణరావు, తన్నీరు సుబ్బారావు, దావులూరి కృష్ణ, ప్రజలు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్టాండు పరిసరాలను శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

కడపఅర్బన్: నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 200 మంది బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేశారు. అక్కడ ఉండే 150 కిలోల ప్లాస్టిక్ పేపర్లు, చెత్తను సేకరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం యువ ఆధికారి సైదా నాయక్ విచ్చేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవాగుణం కలిగి ఉండాలని, సమాజం పట్ల బాధ్యతలు కలిగి ఉండాలని తెలిపారు. వారు నిర్వర్తించాల్సిన విధులను గురించి వివరించారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛతను పాటించాలని సమాజంలో స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించాలన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా.ఎన్.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రి శాఖ సహకారంతో ప్రతి ఏటా




ఒక పబ్లిక్ ప్లేస్‌లో సామూహిక స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం ఆర్టీసీ బస్టాండ్లో చేపట్టామన్నారు. విద్యార్థులు స్వచ్ఛతా కార్యక్రమంలో విరివిగా పాల్గొంటున్న ఇతరులను భాగస్వామ్యం చేయాలన్నారు.

# యువతకు, విద్యార్థులకు కవయిత్రి మొల్ల మాంబ జీవితం ఆదర్శం

పల్నాడు :అమృత్ తెలంగాణ: మార్చ్ 13. కవయిత్రి మొల్ల మాంబ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువత విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తి పొందాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అన్నారు. గురువారంవెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక హాలులో కవియిత్రి మొల్ల జయంతిని ఘనంగా నిర్వహించారు. కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొల్ల జయంతిని అధికారంగా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసి ఉందన్నారు.రామాయణాన్ని సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యేలా తక్కువ వ్యవధిలో రచించిన గొప్ప కవయిత్రి అని కొనియాడారు.ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని సాహసోపేతంగా రామాయణం రచించారని అన్నారు. మారుమూల ప్రాంతం నుండి నుండి వచ్చిన కవియత్రి అని ఆమె పేరుతో ప్రభుత్వం స్టాంప్ కూడా రిలీజ్ చేసిందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు కుమ్మరి నాయకుల కోరిన విధంగా ప్రభుత్వ నియమ నిబంధన అనుసరించి మట్టిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిని కోరారు. మట్టిని ఎవరు తీసుకెళ్తున్నారు అనేదానిపై నిగా ఉంచాలని అన్నారు.

# పొట్టి నిక్కరులో అందాల వేదిక




2006 నుంచి సినిమా ప్రపంచంలో కొనసాగుతున్న అందాల వేదిక మొదట్లోనే క్యూట్ హీరోయిన్ గా మంచి గుర్తింపును అందుకుంది. అంతేకాకుండా వచ్చిన కొత్తలోనే ఈ బ్యూటీ విభిన్నమైన తరహాలో సినిమాలు చేసుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ అందుకుంది. కేవలం మాస్ కమర్షియల్ సినిమాలో మాత్రమే కాకుండా హారర్ సినిమాలు కూడా చేసింది. ముఖ్యంగా రాఘవ లారెన్స్ తో చేసిన ముని సినిమా ఆమెకు బాగా కలిసి వచ్చింది. ఇక తర్వాత వెనక్కి తిరిగి చూసుకోకుండా తమిళ్ తెలుగు అలాగే కన్నడ చిత్ర పరిశ్రమలో వరుసగా అవకాశాలు అందుకుంది. ఆమె కెరీర్ లో పెద్దగా స్టార్ హీరోలతో సినిమాలు చేయకపోయినప్పటికీ కూడా మీడియం రేంజ్ హీరోలతో మాత్రం బాగానే వర్క్ చేసింది. ఇక తెలుగులో అయితే బాణం సినిమాతోనే మంచి నటిగా గుర్తింపు అందుకుంది. అప్పట్లో మాత్రం చాలా క్యూట్ లుక్ తో ఆకట్టుకునేది. కానీ ఇప్పుడు మాత్రం వేదిక పూర్తిస్థాయిలో తన స్టైల్ ను మార్చేసింది. గ్లామరస్ బ్యూటీల నుంచి పోటీ ఎక్కువ రావడంతో ఆమె కూడా గ్లామర్ డోస్ పెంచే ప్రయత్నం చేస్తుంది. మూడు పదుల వయసు దాటినా కూడా ఇంకా 16 ఏళ్ల అమ్మాయి తరహాలోనే కనిపిస్తూ ఉంటుంది. ఇక రీసెంట్ గా అమ్మడు అలాగే పొట్టి జీన్స్ నిక్కర్ లో చాలా అందంగా కనిపించింది. గతంలో బికినీ అందాలతో కూడా మైమరిపించిన బ్యూటీ ఇప్పుడు ఈ లుక్ లో మాత్రం చాలా ఘాటుగా ఉంది అంటూ ఫాలోవర్స్ అయితే పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఇక వేదిక ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా ఇతర ఇండస్ట్రీలో కూడా సినిమాలు చేసుకుంటూ వెళుతోంది. ముఖ్యంగా కన్నడ తమిళ ఇండస్ట్రీలో ఆమెకు వరుసగా అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం అయితే తెలుగు తమిళ్ హిందీలో కలిపి మొత్తంగా 6 సినిమాలో అయితే చేస్తోంది. ముఖ్యంగా తమిళ్ తెలుగులో జంగిల్ అనే ఒక ద్విభాషా సినిమా కూడా చేస్తోంది. అలాగే కొన్ని హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలు చేయడానికి కూడా ఈ బ్యూటీ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

# నివేదా నేచురల్ లుక్స్.. కుర్రాళ్లు క్లీన్ బౌల్డ్..!

కోలీవుడ్ అందాల భామ నివేదా పేతురాజ్ సినిమాలతో ఎంత సందడి చేస్తున్నా తన నో మేకప్ లుక్ తో ఫ్యాన్స్ ని అలరిస్తుంది. సాధారణంగా హీరోయిన్స్ వారి రియల్ ఫేస్ అదే నండి నో మేకప్ లుక్ ని చూపించడానికి ఇష్టపడరు. కానీ నివేదా మాత్రం అందుకు పూర్తిగా విరుద్ధం. తను షూటింగ్ టైం లోనే మేకప్ తో కనిపిస్తుంది మామూలు టైం లో మాత్రం నో మేకప్ అంటుంది. అంతేనా తన మేకప్ లెస్ పిక్స్ ని సోషల్ మీడియాలో షేర్ చేసి హంగామా చేస్తుంది. హీరోయిన్స్ ని ఎలాగైనా ఇష్టపడే వారి ఫ్యాన్స్ ఈ మేకప్ లెస్ ఫోటోస్ కూడా లైకులు కొట్టేస్తుంటారు. ఈ క్రమంలోనే నివేదా పేతురాజ్ ఈ మేకప్ లెస్ పిక్స్ కి సూపర్ క్రేజ్ ఏర్పడింది. లేటెస్ట్ గా అమ్మడు వైట్ అండ్ వైట్ నైట్ వేర్ లో క్యాజువల్ లుక్ తో ఫోటో షూట్ చేసింది. అలా సరదాగా దిగి తన సోషల్ మీడియాలో షేర్ చేసినట్టు ఉంది. ఇలా షేర్ చేసిందో లేదో అలా ఆమె ఫ్యాన్స్ వాటిని వైరల్ చేయడం మొదలు పెట్టారు. ప్రస్తుతం ఉన్న కథానాయికల్లో సూపర్ టాలెంట్ ఉన్న హీరోయిన్ గా నివేదా తనకు తగిన ఛాన్స్ లు అందుకుంటుంది. తన దాకా వచ్చిన ప్రతి అవకాశాన్ని కాదనకుండా చేస్తూ మెప్పిస్తున్న నివేదా పేతురాజ్ ప్రస్తుతం తెలుగులోనే దూసుకెళ్తుంది. ఆల్రెడీ కోలీవుడ్ లో తన టాలెంట్ చూపించిన అమ్మడు ఇప్పుడు టాలీవుడ్ లో తన సత్తా చాటుతోంది. సినిమాతోనే కాదు తన ఫోటో షూట్స్ తో కూడా తెలుగు ఆడియన్స్ కి మరింత దగ్గర అవుతుంది నివేదా పేతురాజ్. విశ్వక్ సేన్ హీరోగా వస్తున్న ధంకీ సినిమాలో నటిస్తున్న నివేదా ఆ తర్వాత మరో రెండు సినిమాలు డిస్కషన్స్ చేస్తున్నట్టు తెలుస్తుంది. తెలుగు ఆడియన్స్ తనపై చూపిస్తున్న ఈ ప్రేమని ఎగ్జైట్ అవుతున్న నివేదా పేతురాజ్ ఇక్కడ వరుస



ఛాన్స్ లు వస్తే చెన్నై నుంచి హైదరాబాద్ షిఫ్ట్ అవ్వాలని కూడా అనుకుంటుంది. తన నేచురల్ యాక్టింగ్ తో ఇచ్చిన పాత్రలకు పూర్తి న్యాయం చేస్తూ వస్తున్న నివేదా ఈమధ్య గ్లామర్ సైడ్ కూడా చూపించాలని ఫిక్స్ అయినట్టు తెలుస్తుంది. కెరీర్ లో ఫస్ట్ టైం ధంకీ సినిమాలో స్కిన్ షో చేసినట్టు తెలుస్తుంది. మరి ఈ టాలెంటెడ్ యాక్ట్రెస్ కూడా గ్లామర్ షో చేయడం మొదలు పెడితే మాత్రం అవకాశాలు వరుసగా వస్తాయని చెప్పొచ్చు.




# ఇస్మార్ట్ నిధి చీరలో అందాల విందు



సవ్యసాచి మరియు మిస్టర్ మజ్ను సినిమాలతో హీరోయిన్ గా టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. మొదటి రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఈ అమ్మడి కెరీర్ ముందుకు సాగడం కష్టమే అని అంతా భావించారు. కానీ అనూహ్యంగా ఈ అమ్మడికి ఇస్మార్ట్ సక్సెస్ దక్కడంతో కెరీర్ లో దూసుకు పోతుంది.రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమా లో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించి మెప్పించిన విషయం తెల్సిందే. ఆ సినిమా సూపర్ హిట్ అయిన వెంటనే పవన్ కళ్యాణ్ కు జోడీగా క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న హరి హర వీరమల్లు సినిమా లో నటించే అవకాశం దక్కించుకుంది.సినిమాల్లో ఏ స్థాయిలోఅందాలను ఈ అమ్మడు ఆరబోస్తూ ఉంటుందో సోషల్ మీడియాలో అంతకు మించి అన్నట్లుగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉంటుంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి కలర్ ఇంకా బాడీ లాంగ్వేజ్ ఉన్న నిధి అగర్వాల్ ఏ ఫొటోలు షేర్ చేసినా కూడా జనాలు వావ్ అనాల్సిందే.

# బాబోయ్.. మళ్లీ పెంచేసిన ముద్దుగుమ్మ

రాఘవేంద్ర రావు సినిమా కొత్త పెళ్లి సందడి సినిమాతో హీరోయిన్ గా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ శ్రీలీలా. ఈ అమ్మడు మొదటి సినిమాతో నిరాశ పరిచింది. పెళ్లి సందడి మినిమం కలెక్షన్స్ ను కూడా రాబట్టలేకపోయింది. అంతే కాకుండా మినిమం పాజిటివ్ రివ్యూలు కూడా రాలేదు. పెళ్లి సందడి ఫెయిల్ అయినా కూడా శ్రీలీలా కు భలే క్రేజ్ దక్కింది. అందంతో పాటు డాన్స్ విషయంలో మంచి మార్కులు పడ్డాయి. అంతే కాకుండా అందమైన ముద్దుగుమ్మ శ్రీలీలా ను చూడగానే చూపు తిప్పుకోనివ్వని అందం ఆమె సొంతం. అందుకే అందమైన శ్రీ లీలా పెళ్లి సందడి ఫ్లాప్ అయినా కూడా ఆఫర్లు దక్కించుకుంది. మొదటి సినిమా ఫెయిల్ అయినా కూడా పారితోషికం పెంచిన ఘనత ఈ అమ్మడికే దక్కింది. ధమాకా సినిమా తో తాజాగా శ్రీలీలా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రవితేజ కు జోడీగా నటించిన ఆ సినిమా తో శ్రీలీలా క్రేజ్ మరింతగా పెరిగింది. దాంతో ఈ అమ్మడు మళ్లీ పారితోషికం పెంచేసింది అంటూ వార్తలు వస్తున్నాయి. శ్రీలీలా కమర్షియల్ గా ధమాకా సినిమాతో సక్సెస్ దక్కించుకున్న నేపథ్యంలో ఈ సారి మరింత ఎక్కువ రెమ్యూనరేషన్ ను పెంచినట్లుగా ఆమె తో సినిమా చేయబోతున్న వారు చెబుతున్నారట.



Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com